


# లిటిగేషన్

శ్రీగోపాల్.

మనదేశంలో నూటికి రమారమి తొంభైమంది గ్రామాలలోని కర్షకులే వీరు బీదరికంవల్ల బాధ పడుతున్నారన్నమాట జగద్విఖ్యాతం వీరి ఆర్థిక పునర్నిర్మాణమునకు పరపతి సంఘాలూ పంచాయతీ కోర్టులూ స్థాపించమనీ ఫలసాయానికి తగు ప్రతిఫలం ముట్టింపజేయమనీ శాస్త్రజ్ఞులు ఎన్నో సూచనలు గావించేరు అన్నిటికీ ముందుదారి మనోతత్వం మార్చివేయాలని ఒక్కరూ అననట్లే తోస్తున్నాది భారతదేశ భావి భాగ్యోదయానికి పట్టుకొమ్మ అయిన పల్లెటూరికి ఫలప్రాప్తి వద్యాలవల్ల పాత ఎంపహానాదాలవల్ల పడయలేము అని నా నమ్మకం అన్నిటికీ ముందు వారి మానసిక పరివర్తనంగావాలి

గ్రామస్తులు అప్పులపాలై పోవడానికి కారణాలు ఋణదాతలు పన్నుల భారం పంటలవిఫలం యివేకాక వారి జోరు ఖర్చు దురలవాట్లు అనికూడా చెప్పాలి ఆదీగాక లిటిగేషన్ కూడాను పల్లెటూరి వారికి పంటకాలం తప్ప మిగతాదంతా విరామమే ఖాళీగావున్నవాడి బుర్ర దయ్యాల కర్మాగారం అని ఒక పాశ్చాత్య విజ్ఞాని అన్నాడు అంచేతే అలాటి కాలంలో రాట్నాలుత్రిప్పి నూలు వడకండి అని గాంధీ మహాత్ముడన్నాడు. నూలు వడకడంకాదు గాని దూదిలాంటి ప్రశాంత గ్రామ వాతావరణంనుంచి పల్లెటూరివారు లిటగేషన్ పోరాలు దీని దుర్భేద్యమైన దుకూలాలు తయారు చేస్తారు నీటి పారుదలల దగ్గిర దెబ్బలాటలు పట్టారాళ్ళ పదచ్యుతులలో బాహాబావా యుద్ధాలు పంట జప్తులలో ప్రహారాలూ యివన్నీ గ్రామాలలో మామూళ్ళే

కొండయ్య ప్రొద్దున్నే తన పొలంలోకి వెళ్ళుతాడు దానికి కోటయ్య భూమికీ సరిహద్దున వున్న సర్వే రాయిని చూస్తాడు అమాంతంగా అర్ధరాత్రి ఆ సర్వేరాయి జరిగి అడుగుదూరం తన భూమిలోకి వచ్చింది అని అతనికి అనిపిస్తుంది కోటయ్యే రాయి జరిపివుండాలి అంటాడు కోటయ్య లేదు అని అంటాడు ఇద్దరూ కోర్టుల కెక్కుతారు పర్యవసానం తేలి కొండయ్య - కోటయ్య యింటిలో కుండలూ ఒంటిలో ఎముకలూ తప్ప జప్తు చేయడానికి ఏమీ కనపడవు కొండయ్యకు అడుగు భూమీ తనవశం చేసుకోవడానికి ఎంత ఖర్చు అయిందో కొండయ్య ఎవరితోనూ చెప్పుకోడు సిగ్గుచేటని

★

పై ప్రవృత్తి అన్ని గ్రామాలలోనూ రోజూ జరిగేదే న్యాయస్థానాలు న్యాయప్రాప్తికేగాని ప్రజలకు లిటిగేషన్ అనే వృత్తి యిచ్చుటకు కాదు ఆ చిన్న చిన్న విషయాలకి వాటి అమూల్యకాలం వ్యర్ధపరుపరాదు అనే సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకురావడం మా గ్రామ పునర్నిర్మాణ సంఘం వారి కార్యప్రణాళికలో వుంది అంచేత అల్లూరి గ్రామంలో ఒక ఆదర్శ పంచాయతీ సంఘం నెలకొల్పమని మా సంఘంవారు నన్ను పంపేరు

వ్రతాలకి ముందు గణపతి పూజలాగ గ్రామాలలో జరుగబోయే ఏ వ్యవహారాన్ని అయినా ముందుగా మునసబు కరణాలతో ముచ్చటించాలి సాధారణంగా వారిద్దరూ ఏ ఒక్క విషయంలోకూడా ఏకీభవించరు కరణం ఆస్తికుడయితే మునసబు నాస్తికుడు మునసబు జస్టీసుపార్టీ అయితే కరణం కాంగ్రెసువాది కాని నా అదృష్టంవల్ల అల్లూరి మునసబు కరణాలు నా కార్యక్రమాన్ని ఏకగ్రీవంగా ఆమోదించేరు నల్గురినీ ప్రోగు జేసేరు

ఆరంభంలోనే మన దెబ్బలాటలు మనలో మనమే సర్దుకుంటే అందరికీ హాయి అన్నాను నేను అందరితో

“చిత్తం బాబూ నిత్తం ఏదో ఒకరి తప్పు లొకరు సర్దుకుపోవాలి గాని ఖజ్జాలలో ఎంటుందండి అన్నారు అందరు

మన పొరపాట్లు దిద్ది చక్కచేయడానికి అనుభవశాలురకు మనమంతా అధికారం యివ్వాలి అన్నాను

యిచ్చేద్దాం లేండి దానికేం” అని జవాబిచ్చేరు అందరూ ఉత్సాహంతో

అలాటి పెద్దమనుష్యులు అయిదుగురిలో ఒక కమిటీ ఏర్పాటు చేద్దాం మనకు జరగబోయే కలహాలు వారితో మనవి చేసుకుందాం వీరిలో ఎక్కువమంది ఏది చెబితే అది ఖరారు అయిపోతుంది దాన్నే పంచాయితీ అంటారు అని విశదపర చేను భేష్ అంటే భేష్ అన్నారందరూ

తర్వాత పంచాయతీ సభ్యుల ఎన్నిక జరిగింది మునసబు కరణాలు యిద్దరయేరు ఉబలాట పడుతూన్న స్కూలుమేష్టరు మూడోవాడయ్యేడు వయోవృద్ధుడైన కాపు కనకయ్యను నాకెందుకు బాబూ! సదువా సట్టి బండలా? అని అతడంటున్నా నువ్వుండు తాతయ్యా! సదువే కావాలేంటి? ప్రపంచజ్ఞానం వుండాలిగాని గొంతెత్తి పాడిందాకా కూకోక సెట్టుమీద పిట్ట కాకో కోవిలో గబుక్కున సూసీ సూడడంతోటి చెప్పేయాలి గాని అని గ్రామస్థులు నిర్బంధ పరచుటచే నాల్గో మెంబరుగా ఎన్నుకున్నాం

ఇక అయిదో మెంబరు ఎవరా అనే సమస్యలో పడేసరికి రావన్న పంతులుగార్ని మరచిపోవడమే? యింకెందుకు ఆలోచన అని మునసబు పల్కేడు 'ఎవరండీ! ఆయన అని నేనడిగేను

అయ్యా బాబూ! రావన్నగారంటే ఏవనుకున్నారు ఏ పీడరూ అతగాడికి అందడు అని ఒ రైతు అన్నాడు

జడ్జీలలాగ యిట్టే సిక్కు యిడదీసి సెబుతాడండీ! అన్నా డింకొకడు రావన్న పంతులుకు కబురంపేడు కరణంగారు

★

రావన్న లౌకిక వృత్తి తర్కపారం చదువుకొన్న అతనికి స్వధీ విశేషం జీవనోపాధి అయింది ముఖ్య వృత్తి దస్తావేజులు రాయడం భూమి విక్రయాలు రిజిష్ట్రేషన్ ఆఫీసులో నిరూపణాలు కోర్టులో సాక్ష్యాలు డిక్రీల అమలు అమీనాల అటకాయింపులు అప్పీళ్ళు పీడర్లకు సలహాలు యివన్నీ అతని ఉపవృత్తులు ఆ గ్రామపు లిటగేషన్ నాటకానికి అతడు సూత్రధారి సృష్టి స్థితిలయాలు వేర్వేరుగా చేసే త్రిమూర్తులకన్నా గొప్పవాడు లిటగేషన్ ప్రపంచానికి జీవితాధారమైన దస్తావేజును అతడొక్కడే సృష్టిస్తాడు ఇష్టం వస్తే నిలిపి కాపాడుతాడు లేకపోతే లయింప జేస్తాడు ఒకే సారి ఎన్ని కోర్టుల వ్యవహారాలైన జరిపించటం అతని సర్వశక్తి సర్వవ్యాపిత్వం నిరూపించుతాయి అన్ని కోర్టులకి అధికమైన ప్రీవీ కౌన్సిలు ఒకటి ఉంది దాన్ని నమ్ముకోండి అనే

> స్నేహితుడు —నేను యీవేళ గానసభకూ క్లబ్బుకీ వెళ్ళాను నా జోళ్ళు క్లబ్బులోనే పోయి వుండాలి
>
> నేను —గాన సభలో పోయాయేమో?
>
> స్నేహితుడు —లేదు నాకు తెలీకుండా నా కాళ్ళు వాటిని తొడుక్కుని వచ్చింది అక్కడే
>
> నేను —మీ అన్నయ్య ఎవరేనా క్లబ్బులో మెంబరా?
>
> స్నేహితుడు —అవును
>
> నేను —అయితే అవి యీపాటికి మీ యింటిలోనే వుంటాయిలే!

ఏకేశ్వరోపాసన మాధ గ్రామస్థులకు బోధించే ప్రవక్త అతడు

★

రావన్న పంతులువచ్చి పిలుపుకు కారణం తెలుసుకుని వినయంతో యిలాగన్నాడు అబ్బే! నన్నింత పెద్దచేయడం న్యాయంకాదు వ్యవహారజ్ఞానం నాదెంతండి యీ పెద్దలందరి ముందు?

రామయ్య తండ్రిలేని రామాయణం ఎంటండి! మీరు మెంబరయిపోవాలి అని మునసబు బలవంత పెట్టేడు

ఎంతమంది నిర్బంధించినా రావన్న పంతులు ఒప్పుకోలేదు 'నేను పైన ఉండి తగు సహాయం చేస్తాను 'అని అతడు వాగ్దానంచేసిన మీదట అయిదో మెంబరుగా ఆవూరి పోస్టుమేష్టరును నియమించేను రావన్న పంతులు వాగ్దానంలో రవంత కూడా నమ్మకం పుట్టలేదు జరిగిన సంఘటనలు బలపరచేయి కూడాను

రావన్న పంతులు ఆ పంచాయితీ కోర్టును తనబ్రతుకు తెరువు నడ్డిన బ్రహ్మాండ శిలలాగ భావించేడు బోర్డు మెంబరుగాచేరి పూచీ కత్తుపడడంకన్న తప్పుకుని తక్కిన వారిని తందనాలు త్రొక్కించడమే నయమనుకున్నాడు అంచేత అతడు వెంటనే పంచాయతీ బోర్డును రెండు పార్టీలుగా ఖాగించేడు కక్రను అంపంతో రెండు పలకలుగా కోసినట్లు అవి తిరిగి అతుక్కుపోకుండా వజ్రంగి రెంటికీ మధ్య శీల బిగించినట్లు రెండు పార్టీలకూ మధ్య పోస్టు మాష్టరును పెట్టేడు మునసబు కరణాలు పొందుగా వున్ననాళ్ళుండి వేరైపోయి పోట్లాటలో

దిగేరు మిత్రభేదంలో పింగళక సంజీవకులులాగ కనకయ్యను ఏమార్చి మునసబు తనతో కలుపుకున్నాడు వేళగాని వేళలో పట్టెడన్నం దొరకాలి అంటే మా యింటిచుట్టూ తిరగాలి అని బెదిరించి బడిపంతులుని కరణం తన పార్టీలో చేర్చుకున్నాడు భారత రాజకీయై ప్రతిష్టంభన కారకుడగు మతనాయకుడిలాగ పోష్టు మాష్టరు ఆ బోర్డులో కూర్చున్నాడు క్లిష్ట సమస్యలు వచ్చినప్పుడు అతడు తటస్థుడు అయిపోయి ధ్వంసం చేస్తాడు

ఇలాంటి గందరగోళంలో గ్రామస్తుల క్కా బోర్డుమీద ఎందుకు నమ్మకం వుంటుంది ?

నేను స్థాపించిన పంచాయతీ కోర్టు పర్యవసానం ఎమయింది అని కనుక్కోడానికి ప్రయత్నిస్తున్న తరుణంలోనే మావూరి మేస్ట్రేటు కచ్చేరీలో ఆవూరి తెలుకుల అప్పన్న కనబడ్డాడు ఒకరోజు ఏం యిలాగ వచ్చేవు ? అని అడిగేను

ఏం జెప్పను బాబూ ! నా యింటి గుట్టు రచ్చకెక్కింది అని అతడు వాపోయేడు

పొరుగింటి క్రాపింగు కుర్రాడి మాటలు విని తన పెళ్ళాం తనతో దెబ్బలాడి పుట్టింటికి లేచిపోయిందనీ పంచాయతీ కోర్టు వారు తమలో తాము ఒడంబడక తమచేత గాదన్నారనీ అంచేత ఆ క్రాపింగు కుర్రాడినీ పెళ్ళాం తండ్రి తరఫువారినీ కలిపి మేస్ట్రేటు దగ్గర చార్జీ చేసేననీ చెప్పేడు అప్పన్న ఉత్సాహంతో తిరిగీ అన్నాడు ఈ యెవహారం వేగిరం తెగిపోతాదండి రావన్న పంతులుగారు గోరంగా పిటీషన్ రాసేడండి యెంకమ్మనీయెనకాలే మాయల మరాఠీవాడి నల్లకుక్కలాగ వచ్చేస్తుంది భయంలేదు అన్నాడండి

అప్పన్నపట్ల నా కపరిమిత సానుభూతి కలిగింది పెళ్ళాల్ని రప్పించుకోవడానికి క్రీపీ కౌన్సిలుదాకా ఆశవుంది అనే ఎకేశ్వరోపాసనాతత్వం రావన్న ప్రవక్త అతనికి బోధించి వుంటాడని తెలుసుకున్నాను




కేశ్ రీన్

హేర్ టానిక్ వాడితే-

అందం! అందం!! ఆనందం! !!

అందముంటేనే ఆనందం-

చూచారా నెమిలి ఎంత హాయిగా ఆడుతోందో ఆ ఆనందాన్ని తాను అనుభవించడమే కాకుండా ఇతరులుకూడా అనుభవించేటట్టు చేస్తోంది అలానే నల్లగా అందంగా దుబ్బులా పెరిగే తలవెంట్రుకలను బర్మాముడివేసి అర్ధచంద్రాకారంగా రంగు రంగు పువ్వులు దానిమీద ధరించే స్త్రీ యెంతో ఆనందాన్ని అనుభవిస్తుంది ఆ సౌందర్యముచూచి ముగ్ధులుకానివా రుంటారా ! ఇంత ఆనందము ఇస్తున్నవి ఆమె కేశరములే కేశములు దిటవుగా దుబ్బులా పెరుగ నిచ్చేది కేశ్ రీన్ హేర్ టానిక్ ఒక్కటే వెల సీసా 0 12 0

వివరములకు —

విక్టోరియా డిపో,

నార్తు మాడా స్ట్రీట్, మైలాపూరు, మద్రాసు